అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

మాజీ మంత్రి దయాకర్‌రావు, ఉషాదయాకర్‌రావు

జడ్పీటీసీ జ్యోతిర్మయి దంపతులను సన్మానిస్తున్న దయాకర్‌రావు, ఉషాదయాకర్‌రావు

పెద్దవంగర, జూలై 7: కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం పర్వతగిరిలోని మంత్రి నివాసంలో జడ్పీటీసీలు, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఉషాదయాకర్‌రావు దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో తోడుండి సేవ చేయాలనే తపన ఉందన్నారు. రానున్న కాలంలో మంచి భవిష్యత్ ఉండబోతున్నదని పేర్కొన్నారు. జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, పార్టీ సీనియర్ నాయకుడు సుధీర్‌కుమార్, మాజీ ఎంపీపీ రాజేశ్వరి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

ఉద్యోగోన్నతులు, బదిలీల్లో మహిళా టీచర్లకు అన్యాయం

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి

మహబూబాబాద్ రూరల్, జూలై 7: జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నారని, డీఈవో ఆఫీస్‌లో అక్రమ డిప్యూటేషన్లు జరుగుతున్నాయని, ఉద్యోగోన్నతులు, బదిలీల్లో మహిళా టీచర్లకు అన్యాయం జరిగిందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేకమార్లు డీఈవో చేస్తున్న తప్పులను తెలుపుతున్నా తన వ్యవహార శైలిని మార్చుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉద్యోగోన్నతులు, బదిలీల్లో ఎస్సీ మహిళా రోస్టర్ పాయింట్లు తప్పుగా నమోదు చేయడంతో వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, అనేక మార్లు ఉన్నతాధికారులకు వివరించిగా సరిచేశారన్నారు. డీఈవో చేసిన తప్పిదం వల్ల ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులు రివర్షన్ అయి మానసిక వేదనకు గురయ్యారని పేర్కొన్నారు. డీఈవో తనకు అనుకూలంగా ఉన్నవారిని అక్రమ డిప్యూటేషన్లు తెప్పించి, ఇతర ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మూడేళ్లుగా అదే ఆఫీస్‌లో పనిచేస్తూ, ఇటీవల బదిలీ అయినా మళ్లీ డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారన్నారు. డీఈవో కార్యాలయంలో జరుగుతున్న అనేక పొరపాట్ల వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులకు సమస్యలు ఎదురవుతున్నాయని, కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్పందించి పూర్తి విచారణ చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, భిక్షపతి, మంజుల, వివేక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలివ్వాలి

కేసముద్రం, జూలై 7: గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను ఏకపక్షంగా ఉద్యోగం నుంచి తీసివేయడం సరైంది కాదన్నారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం, లీజ్‌కు ఇవ్వడంతో నిరుద్యోగ సమస్య పెరగడంతో పాటు ఆర్థికంగా నష్టం కలుగుతుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 10న మండల కేంద్రాల్లో చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, చింతా మౌనిక, జల్లె జయరాజ్, దాసరి మల్లేశం, వల్లాల వెంకన్న, ఈసంపల్లి సైదులు, శ్రీను ఉన్నారు.

పల్లెకో కిట్టు.. పరీక్ష చేస్తే ఒట్టు

- గ్రామాల్లో కలుషిత జలాలే దిక్కు?
- నేటికీ ప్రారంభించని నీటి పరీక్షలు

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందించిన పరీక్ష కిట్టు

నీటిని పరీక్షించే రసాయనాలు

నర్సింహులపేట, జూలై 7: నీరే మనిషికి ప్రాణాధారం.. అదే నీరు కలుషితమైతే ప్రాణాంతకంగా మారుతుంది. ఈ పరిస్థితి వర్షాకాలంతో మరింత ఆందోళనకరంగా ఉంటుంది. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు పల్లెలు, పట్టణాలకు అందించింది. కానీ, ఈ ఏడాది అనుకున్న దానికంటే ముందుగానే వేసవిలో భూగర్భజాలలు అడుగంటిపోవడంతో గ్రామాలు, తండాల్లో గతంలో వదిలేసిన బావులు, బోర్లకు మరమ్మతు చేస్తూ తాగునీరు అందిస్తున్నారు. ఈ నీరు ప్రజలు తాగేందుకు అనువుగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు ప్రభుత్వం గ్రామానికి ఒక నీటి పరీక్ష కిట్టు అందించింది. దీని ద్వారా వానకాలం ప్రారంభానికి ముందు గ్రామ పంచాయతీ స్థాయిలో తప్పని సరిగా నీటి పరీక్షలు చేయాలని. ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు ప్రతి జీపీకి ప్రభుత్వం నీటి పరీక్ష కిట్టు అందజేసింది. వీటితో పాటు నీటిని ఎలా పరీక్షించాల్లో కార్యదర్శులకు గతంలో శిక్షణ ఇచ్చారు. ఇంత చేసినా ప్రయోజనం మాత్రం శూన్యమే.. కనీసం పరీక్షించే కిట్లు పంచాయతీ కార్యదర్శులకు అందించి నెలలు గడుస్తున్నా నీటి పరీక్షలు చేయలేదు. ఫలితంగా గ్రామాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఈ కిట్టుతో బోర్లు, బావుల్లో ఫ్లోరైడ్ శాతం ఎంత ఉన్నదనే విషయం బయట పడుతుంది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పరీక్ష చేయకుండానే నీటి పరీక్ష కిట్లు వృథాగా ఉన్నాయి.

కిట్టు ముట్టుకుంటే ఒట్టు..

మండలంలోని 22 గ్రామాల్లో నీటి పరీక్షలు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ సిబ్బందికి నీటి పరీక్షల కిట్టు అందజేశారు. నీటిని ఎలా పరీక్షించాలనే విషయంలో ఇటీవల అధికారులు కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కానీ ఏ గ్రామంలో కూడా ఈ నీటి పరీక్ష కిట్టు తెరవడం లేదు. ఇవి కేవలం అటకలపైనే పరిమితం చేశారు.

నీటి పరీక్షలు చేస్తే ఫ్లోరైడ్ శాతం తెలుస్తుంది

గ్రామాల్లోని బావులు, బోరు నీటిల్లో దాదాపు ఫ్లోరైడ్ ఉంటుంది. అది ఎంత శాతంలో ఉంది? దాని వలన ఎంత ప్రమాదమనే విషయం నీటి పరీక్షలు చేస్తేనే తెలుస్తుంది.

కానీ అధికారులు, పంచాయతీ పాలకులు మాత్రం ఈ విషయంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. నీటిలో బ్యాక్టీరియా, ఫ్లోరైడ్, నైట్రేట్, క్లోరైడ్, లవణాల సంఖ్య ఎంత మోతాదులో ఉన్నాయనే విషయాలు నీటి పరీక్ష చేస్తే తెలుస్తుంది. ఈ విషయాలను ప్రజలకు తెలిపి అవగాహన కల్పించాలి. కానీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికో నీటి పరీక్ష కిట్లు అందించామని, వాటి వినియోగంపై గతంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు.

టెలికాం కంపెనీల దోపిడీని నియంత్రించాలి

బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, జూలై 7: మోదీ ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తృతపర్చి, ప్రైవేట్ టెలికాం కంపెనీల దోపిడీని అరికట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసంబద్ధ విధానాలతో ప్రభుత్వ కంపెనీలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. బీఎస్ఎన్ఎల్ అన్ని రకాల సేవలు అందించక పోవడంతో ప్రజలు ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికైనా బీఎస్ఎన్ఎల్‌ను కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీర స్వామి, ఆసిఫ్, కిషన్, హనుమంతు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నెల్లికుదురు, జూలై 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, ఈ నెల 10న ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మనెంట్ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి6 నెలలు గడుస్తున్నా కార్మికుల కనీస వేతనం, పెండింగ్ వేతనాల చెల్లింపును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు పుల్లయ్య, వెంకన్న, నర్సయ్య, ఐలయ్య, శ్రీనివాస్, మురళి, యాకన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

ఎస్సై మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

కేసముద్రం, జూలై 7: అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. ఎస్సై మృతిపై విచారణ చేపట్టాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. శ్రీను వాగ్మూలం ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కొనకటి మహేందర్‌రెడ్డి, పోతుల రవీందర్, గుండెల నరేశ్, నాగబెల్లి వేణు, చంటి, హరీశ్, ప్రణయ్, పవన్, చింటు ఉన్నారు.

హామీలను అమలు చేయాలి

కేసముద్రం, జూలై 7: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న పాలకులు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. సమావేశంలో జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, యాకయ్య, వెంకన్న, వెంకటరాములు, సురేశ్, నరసింహారావు, సోమారపు ఎల్లయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తొర్రూరు, జూలై 7: మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంచు సంతోష్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యాసిశ్వనీ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కొమ్మనపల్లితండా గ్రామంలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్‌నాయక్, మగ్యానాయక్, బాలాజీ, రవీందర్, బిచ్యా, రమేశ్, రాము, భీకు ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో సుకన్యాబాయికి గోల్డ్‌మెడల్

గోల్డ్‌మెడల్ సాధించిన సుకన్యా బాయి

మహబూబాబాద్ రూరల్, జూలై 7: సౌత్ ఆఫ్రికాలో ఈ నెల 3 నుంచి 7 వరకు జరిగిన అంతర్జాతీయ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సిరోల్ మండలానికి చెందిన గిరిజన యువతి తేజవత్ సుకన్యాబాయి గోల్డ్ మెడల్ సాధించింది. 76 కిలోల విభాగంలో ఇండియా తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ పథకం సాధించినట్లు కోచ్ ఎన్ రాజశేకర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడాకారులు, ప్రముఖులు, స్నేహితులు సుకన్యబాయికి అభినందనలు తెలిపారు.

తొర్రూరు ఏజీపీగా వెంకన్నగౌడ్

తొర్రూరు, జూలై 7: తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బండపల్లి వెంకన్నగౌడ్ నియమితులయ్యారు. వెంకన్నగౌడ్ 1995లో బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్ పొంది 1995 నుంచి హనుమకొండ కోర్టు, 2000 నుంచి 2009 వరకు మహబూబాబాద్ కోర్టు, తొర్రూరు కోర్టు ఆవిర్భావం నుంచి సీనియర్ లాయర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఏజీపీగా నియామకం అవడంపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

ఇనుగుర్తి, జూలై 7: కుక్కల దాడిలో 5 మేక పిల్లలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. బాధితుడు చిన్నాల ఐలయ్య కథనం ప్రకారం.. తన ఇంటి ఆవరణలోని మేకల షెడ్డులోకి వీధికుక్కులు ప్రవేశించి 5 మేక పిల్లలపై దాడిచేయగా అవి మృతిచెందాయన్నారు. వాటి విలువ రూ.25వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఐలయ్య కోరాడు.

వ్యవసాయ మోటర్ల చోరీ

చిన్నగూడూరు, జూలై 7: ఆకేరులో రైతులు ఏర్పాటు చేసిన మూడు వ్యవసాయ మోటర్లు చోరీకి గురైన ఘటన మండలంలోని ఉగ్గంపల్లిలో శనివారం రాత్రి జరిగింది. బాధితులు సతీశ్, రజిత, వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. నారుమళ్లకు నీరు పెట్టేందుకు రైతులు ఆకేరులో మోటర్లను ఏర్పాటు చేశారు. రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మూడు మోటర్లను అపహరించారన్నారు. చుట్టుపక్కల రైతులను ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మోటర్ల విలువ సుమారు రూ.90వేలు ఉంటుందన్నారు.

బాలుచౌహాన్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలుచౌహాన్‌కు సన్మానం

కురవి, జూలై 7: మండలంలోని తాళ్లసంకీస గ్రామ శివారు తండాకు చెందిన న్యాయవాది మూడు బాలుచౌహాన్ కాకతీయ యునివర్సిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నియామకం కావడంతో ఆదివారం అతడిని బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. వారిలో బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి, కొత్తూరు(సీ) మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, కురవి ఆలయ మాజీ చైర్మన్ రాజునాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కేసముద్రం, జూలై 7: గంజాయి, గుడుంబా, డ్రగ్స్, మత్తు పదార్థాలు, ఇతర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య అన్నారు. మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూఢనమ్మకాలను పారదోలాలని, రోడ్డు భద్రత నిబంధనల చట్టాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులపై అనుమానం వస్తే 100కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వంశీధర్ తదితరులు ఉన్నారు.

18న సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

కురవి, జూలై 7: మండల కేంద్రంలో ఈ నెల 18న సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో తురక రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మతతత్వ విధానాలతో విభజన రాజకీయాలు చేస్తోందన్నారు. కొందరు కార్పొరేట్‌లకు జాతీ సంపదను దోచిపెడుతోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ప్రతిపక్షాలపై ఉసిగొల్పుతున్నదన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కర్నం రాజన్న, కన్నె వెంకన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, కొణతం మహేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇనుగుర్తి, జూలై 7: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989–1990 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించి, షీల్డ్‌లు అందించారు. తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.లక్ష విలువ చేసే నీటి శుద్ధీకరణ యంత్రాన్ని, గ్యాస్ పొయ్యి, రెండు సిలిండర్లు, 10 కుర్చీలు, టీ పాయ్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను గురువులు కొనియాడారు. కార్యక్రమంలో వద్దిరాజు చిన్నవెంకన్న, ఆనందపు రవిబాబు, మధుబాబు, బేతమల్ల చంద్రయ్య, బైరు శ్రీనివాస్, గుర్రం శ్రీను, గుండ్ల యాకన్న, బైరు యాకన్న, ఆండాలు, నవనందుల శ్రీనివాస్, పరిపాటి రాజేందర్‌రెడ్డి, కొట్టం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గురువులతో పూర్వ విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **KOMALLA YAKAIAH** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA YAKUB REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME
I, **KOMALLA DEVENDER** (OLD NAME), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA DEVENDER REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME
I, **KOMALLA UPENDRA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA UPENDRA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME
I, **KOMALLA SARITHA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA SARITHA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME
I, **MOHAMMED MAHEBOOB, S/o. SAYAB ALI,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal, T.S.,-506002, India. have changed my name to **MOHAMMED MAHABOOB** and solemnly declare.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సీత్లా పండుగను ఒకేరోజు జరుపుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 7: ఈ నెల 9న సీత్లా పండుగను అందరు ఒకే రోజు జరుపుకోవాలని సేవాలాల్‌సేన రాష్ట్ర కోకన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారాల మొదటి పండుగ సీత్ల అని, పదేళ్లు కులపెద్దలు, అన్ని సంఘాలు కలిసి పెద్దపూసల కార్తే మొదటి మంగళవారం నిర్వహించారని, ఐక్యంగా ఉండి జాతి ఉన్నతిని పెంపొందించాలని కోరారు. ఈ సమావేశంలో గుగులోత్ నందూలాల్ నాయక్ పద్మాబాయి, మోహన్‌నాయక్, రాములు, భద్రునాయక్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సేవాలాల్ సేన నాయకుడు వెంకన్ననాయక్

కొత్త చట్టాలను రద్దు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

గూడూరు, జూలై 7: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు గోనే కుమారస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త చట్టాల వల్ల అధికారంలో ఉన్న పార్టీ ప్రశ్నించే గొంతుకలను జైలుపాలు చేసే పరిస్థితి ఉన్నదని, వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రైవేట్ టెలికాం కంపెనీలు టారిఫ్‌లను పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై రూ.20వేల కోట్ల భారాన్ని మోపాయని, వెంటనే చార్జీలు తగ్గేలా చర్యలు తీసుకోవాలని, బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పూర్తి రుణమాఫీ చేయాలని, పంట సహాయం అందించాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, నాయకులు బుచ్చిరామయ్య, వీరస్వామి, సలీం, నర్సింమారెడ్డి, రామయ్య, బిచ్చానాయక్ పాల్గొన్నారు.

మర్చిపోయిన బ్యాగు ప్రయాణికుడికి అప్పగింత

నెల్లికుదురు, జూలై 7: బస్సులో మర్చిపోయిన లగేజీ బ్యాగ్‌ను ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ తిరిగి ప్రయాణికుడి బంధువులకు అప్పగించారు. మండలంలోని రత్తిరాంతండాకు చెందిన గుగులోత్ గోపి బంధువులు తిరుపతికి వెళ్లి తిరిగి వస్తూ ఆదివారం మహబూబాబాద్‌లో రైలు దిగారు. అక్కడి నుంచి స్వగ్రామాకి వచ్చేందుకు బస్సులో ముందుగా ఒకరు బ్యాగు వేశారు. మిగతావారు బస్సు ఎక్కకపోవడంతో అతడు కూడా బ్యాగును మర్చిపోయి దిగిపోయాడు. ఆ బస్సు బయల్దేరి నెల్లికుదురుకు చేరుకున్నది. బస్సులో బ్యాగు ఉండడంతో డ్రైవర్ చీకటి వెంకటయ్య, కండక్టర్ ఎస్‌కే మధార్ ప్రత్యేక చొరవ చూపి బ్యాగు రత్తిరాంతండాకు చెందినదిగా గుర్తించి, తండాకు చెందిన గోపికి అందజేశారు. దీంతో డ్రైవర్, కండక్టర్‌ను తీసుకున్న ప్రయాణికులు అభినందించారు.

భీమునిపాద జలపాతం వద్ద పర్యాటకుల సందడి

గూడూరు, జూలై 7: మండలంలోని కొమ్ముల వంచ పరిధి అటవీ ప్రాంతంలోని భీమునిపాద జలపాతానికి పర్యాటకుల తాకిడి పెరిగింది. రెండు రోజులుగా కురిసిన మోస్తరు వర్షానికి జలపాతం జాలువారుతున్నది. ఆదివారం సెలవురోజు కావడంతో పర్యాటకులు కుటుంబ సమేతంగా జలపాతాన్ని వీక్షించి సందడి చేశారు. ముఖ్యంగా యువత జలపాతం వద్ద కేరింతలు కొడుతూ సంతోషంగా గడిపింది. ఇక భారీ వర్షాలు కురిస్తే పూర్తి స్థాయిలో జాలువారే అవకాశమున్నది.

జలపాతం వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

వృథాగా పోతున్న భగీరథ నీరు

బయ్యారం, జూలై 7: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం రోడ్డులో భగీరథ నీరు వృథాగా పోతున్నది